షణ్ముఖ
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక


1St Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 156 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 20 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 156 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 20 April 2025 PAGES : 8 PRICE : 3/-

# 75 ఏళ్ల నవయువ నాయకుడు





**15 ఏళ్లు సీఎంగా.. 15 ఏళ్లు ప్రతిపక్షనేతగా ప్రస్థానం**
**తెలుగు రాష్ట్రాల అభివృద్ధిపై చెరగని సంతకం**
**దార్శనికత, సాంకేతికత మేళవించిన నేత**
**నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 19)**

చంద్రబాబు అంటేనే దార్శనికతకు మారుపేరు. దూరదృష్టితో అనేక సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తారు.. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు.. అవసరమైన కార్యకలాపాలు రూపొందిస్తారన్నది ఆయనకున్న పేరు.. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిది. 1995, 1999, 2014, 2024.. ఇలా సంవత్సరాలు గడిచిపోతుండొచ్చు కానీ, ఎప్పటికప్పుడు ఎలా ఆలోచించాలో అలా తనను తాను మార్చుకుంటారు. పాఠాలు నేర్చుకుంటూనే పాలనకు మెరుగులు దిద్ది, విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగు నేలను పరిపుష్టం చేసిన రాజకీయ, పాలనా దురంధరుడు. 75 ఏళ్లు నిండి.. 76వ ఏట అడుగు పెడుతున్నా నవ యువకుడిలా పని చేయగల సత్తా ఆయన సొంతం. తాజాగా జిల్లా కలెక్టర్ల సదస్సులో ఏకంగా 14 గంటల పాటు సమావేశం నిర్వహించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన శక్తిమంతుడు! దేశ రాజకీయ యవనికపై చెరగని సంతకం.. నారా చంద్రబాబునాయుడు!

**నాడు సైబరాబాద్.. నేడు అమరావతి**

ఆధునిక హైదరాబాద్ రూపశిల్పిగా చంద్రబాబు అప్పటి విజన్ ఇప్పుడు ఆ నగరాన్ని విశ్వవేదికపై నిలబెట్టింది. ఆధునిక ప్రపంచపు అధునాతన నగరంగా సైబరాబాద్ రూపుదిద్దుకుంది. విజన్ 2020 పేరుతో ఆయన భవిష్యత్తును ముందే ఊహించారు. అమెరికా వీధుల్లో 14 రోజుల పాటు ఫైళ్లు పట్టుకుని తిరిగారు. 1998లోనే హైటెక్ సిటీని ప్రారంభించారు.

నాలెడ్జ్ ఎకానమీ రూపకల్పనకు అడుగులు వేశారు. ఔటర్ రింగు రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపకల్పనకు కృషి చేశారు. అనేక ఐటీ కంపెనీలను ఆహ్వానించి, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారు. అనేక వేల మంది తెలుగు విద్యార్థులకు ఐటీ ఉద్యోగాలు వచ్చేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలే కీలకం.

ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రమయింది. ప్రజలు ఆ అనుభవజ్ఞుడికే రాజధాని నిర్మించే అవకాశం ఇచ్చారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులున్న రాష్ట్రంలో అమరావతి రాజధానికి చంద్రబాబు కొత్త ఆలోచనలు చేశారు. భూసేకరణ కష్టతరమైన పరిస్థితుల్లో భూసమీకరణ అనే కొత్త మంత్రాన్ని జపించారు. ఒకటీ రెండూ కాదు ఏకంగా 30 వేల ఎకరాల భూముల్ని ఇచ్చేందుకు రైతులే ముందుకు వచ్చారు. ఆధునిక జీవన, నిర్మాణ శైలితో ఈ నగరంతో పాటు నవ నగరాలు సమ్మిళితమయ్యేలా అమరావతికి ఆయన రూపకల్పన చేశారు. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు అమరావతి నిర్మించే బాధ్యత చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి అప్పజెప్పారు. అందుకు అనుగుణంగా ఇప్పటికే టెండర్లు పిలిచి మే 2న ప్రధాని మోదీతో పునర్నిర్మాణ పనులకు జెండా ఊపిస్తున్నారు.

**విపత్తు నిర్వహణలో మేటి!**

విస్తృత కోస్తా తీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు విపత్తులు పరిపాటి. పెను తుపానులు ఎన్నోసార్లు చుట్టుముట్టాయి. కోనసీమ ఉప్పెన సమయంలో అక్కడే ఉండి పరిస్థితులను చక్కదిద్దిన నాయకుడు చంద్రబాబు. హుద్‌హుద్ పెను తుపాను విశాఖను నిలువునా వణికిస్తే.. కొద్ది గంటల్లోనే అక్కడికి చేరుకుని రాత్రికి రాత్రే దగ్గరుండి సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. అక్కడే బస్సులోనే ఉండి ఆ నగరాన్ని చక్కదిద్ది తిరిగి రాజధాని నగరానికి వచ్చారు. విపత్తు నిర్వహణ సంస్థను బలోపేతం చేసి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా తీర్చిదిద్దారు.

**సంస్కరణల మేళవింపుతోనే పాలన**

1995, 1999 లేదా 2014, 2024.. ఎప్పుడైనా ఆయన సంస్కరణలతోనే పాలనను మేళవించారు. ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా కొత్త కార్యక్రమాలు ప్రారంభించారు.

1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు 'జన్మభూమి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎవరి ఊరును వారు బాగు చేసుకోవాలంటూ పిలుపునిచ్చారు. శ్రమదానాన్ని ప్రోత్సహించారు. ప్రస్తుతం పి4 అంటూ కొత్త కార్యక్రమం చేపట్టారు. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు స్వర్ణ చతుర్భుజి వంటి పెద్ద ప్రాజెక్టుల్లో ప్రైవేట్ పెట్టుబడులకు ఆస్కారం ఇచ్చేందుకు చంద్రబాబు కారణం. ఇప్పుడు మరో పి (పి4) జత చేసి ప్రజలను ఇందులో భాగస్వాములను చేస్తున్నారు. సమాజంలో ధనవంతుల్ని పేదలకు సాయం చేసే మార్గదర్శకులుగా మారుస్తున్నారు.

అప్పట్లో ఈ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు సేవలందిస్తే ఇప్పుడు వాట్సప్ ద్వారా ప్రజలు 250 సేవలు కూర్చున్నచోట నుంచే పొందేలా కార్యక్రమం రూపొందించారు.

విజన్ 2020లో ఐటీ సేవలను ప్రోత్సహించారు. ఐఓటీకి ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు విజన్ 2047లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ల వినియోగం వంటివి కీలక పాత్ర పోషించబోతున్నాయి. ఆ దిశగా రాష్ట్రాన్ని అడుగులు వేయిస్తున్నారు. డ్రోన్ల సమ్మిట్ నిర్వహించారు.

చంద్రబాబు పాలనలో ఎప్పుడూ ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నా క్రమశిక్షణతో ఆర్థిక సంస్కరణలు చేపట్టి అడుగులు ముందుకు వేశారు. నాడు విద్యుత్తు సంస్కరణలు చేపట్టి, విద్యుత్తు ఉత్పత్తిలో రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించేలా చేశారు. ప్రస్తుతం సౌర విద్యుత్తు ఉత్పత్తిలో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు.

నాడు ఈ-గవర్నెన్స్ ప్రారంభించింది ఈయనే. 1997లో ప్రధాని వాజ్‌పేయీ హయాంలో దేశంలో టెలికాం మిగతా 2లో

## 22 ఏళ్ల తర్వాత పోటీ

**హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానం బరిలో ఎంఐఎం, భాజపా**
**పోలింగ్‌కు దూరంగా భారాస**
**రాజకీయ ప్రయోజనాల మేరకు నిర్ణయం తీసుకోనున్న కాంగ్రెస్!**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 19)**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి 22 ఏళ్ల తర్వాత ఎన్నిక జరుగుతోంది. ఈసారి ఎన్నికల్లో భాజపా, ఎంఐఎం పోటీపడుతున్నాయి. పోలింగ్‌కు దూరంగా ఉండాలని భారాస నిర్ణయించగా, ఎన్నికల్లో పార్టీ వైఖరిపై రాజకీయ ప్రయోజనాల మేరకు నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ప్రకటించింది. భాజపా అనూహ్యంగా అభ్యర్థిని బరిలో దింపడంతో ఈ ఎన్నిక చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 23న జరగనున్న ఎన్నికలకు 112 మంది ఓటర్లుగా ఉన్నారు. అత్యధిక ఓట్లు ఎంఐఎంకు ఉండగా.. తర్వాత స్థానంలో భాజపా ఉంది. తమకున్న 49 ఓట్లతో పాటు ఇతర పార్టీల మద్దతుపై ఎంఐఎం నమ్మకం పెట్టుకుంది. గెలుపు ఓటములతో నిమిత్తం లేదని.. పోటీయే లక్ష్యమని భాజపా ప్రకటించింది. మొత్తం ఓటర్లలో 81 మంది కార్పొరేటర్లు కాగా, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో 9 మంది ఎంపీలు, 15 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎంఐఎం, భారాసలకు ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లు 9 చొప్పున ఉండగా.. కాంగ్రెస్‌కు ఏడు, భాజపాకు ఆరు ఉన్నాయి. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండీ, భాజపా అభ్యర్థిగా గౌతంరావు ఎన్నికల బరిలో ఉన్నారు.

## 7 గంటలు.. 100కు పైగా ప్రశ్నలు

**వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి సంధించిన సిట్**
**విచారణకు సహకరించకుండా ఎదురు ప్రశ్నలు**
**మద్యంతో తనకేంటి సంబంధమని బుకాయింపు**
**ముడుపుల వసూళ్ల నెట్‌వర్క్‌పై అడిగితే దాటవేత**
**ఆధారాలు చూపించి ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు**
**చాలా ప్రశ్నలకు నీళ్లు నమిలిన ఎంపీ!**

**సిట్ విచారణకు హాజరై సాయంత్రం విజయవాడ సీపీ కార్యాలయం నుంచి బయటకు వెళ్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 19)**

జగన్ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం ప్రధాన సూత్రధారుల్లో ఒకరిగా అభియోగాలు ఎదుర్కొంటున్న వైకాపా నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై సిట్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. దాదాపు ఏడుగంటల పాటు వందకు పైగా ప్రశ్నలు అడిగారు. అత్యధిక ప్రశ్నలకు ఆయన సరిగ్గా సమాధానం చెప్పలేదు. విచారణకూ పూర్తిగా సహకరించలేదు. మద్యం వ్యవహారంతో తనకు సంబంధమేంటి? అంటూ దర్యాప్తు అధికారులను ఎదురు ప్రశ్నించినట్లు తెలిసింది. మద్యం కుంభకోణం కేసులో శనివారం ఆయన సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. విజయవాడ పోలీసు కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయానికి ఉదయం 9.45కే చేరుకున్న ఆయన పది గంటలకు విచారణకు హాజరయ్యారు. తిరిగి సాయంత్రం 6.30 గంటలకు బయటకొచ్చారు. తొలి విడతలో ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు దర్యాప్తు అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన తప్పించుకునే రీతిలో సమాధానాలిచ్చారు. అసలు విషయాలు దాచిపెట్టారు. సంబంధం లేని అంశాలపై ప్రశ్నిస్తూ సమాధానాలు చెప్పమంటే ఎలాగని ఎదురుదాడి చేసినట్లు సమాచారం.

అప్పటివరకూ ఓపిక వహించిన దర్యాప్తు అధికారులు మధ్యాహ్న భోజన విరామం తర్వాత జరిగిన విచారణలో తమ వద్దనున్న పత్రాలు, ఆధారాలను చూపించి సూటిగా ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా మౌనం వహించినట్లు తెలిసింది. ఆయన చాలా ప్రశ్నలకు నీళ్లు నమిలినట్లు సమాచారం. ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేక అధికారి సత్యప్రసాద్ వాంగ్మూలాల ఆధారంగా మిగతా 2లో


## నాలుగున్నరేళ్లలో అల్లోపతి ఔషధాల నుంచి బయటపడ్డా




**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 19)**

తగినంత నిద్ర, మితాహారం, నీరు తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా తన ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకుంటున్నానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. వీటివల్ల జీవితంలో తానెంతో సాధించానని, నాలుగు న్నరేళ్లలో అల్లోపతి మందులను పూర్తిగా విడనాడానని చెప్పారు. ప్రపంచ కాలేయ దినోత్సవ సందర్భంగా శనివారం దిల్లీలో 'కాలేయం, పిత్తాశయ ఆరోగ్య రక్షణ సంస్థ' (ఐఎల్‌బీఎస్) నిర్వహించిన కార్యక్రమంలో షా ప్రసంగించారు. యువత రోజుకు రెండు గంటలసేపు శారీరక శ్రమ, వ్యాయామాలు, ఆరు గంటలసేపు నిద్ర పోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందగలుగుతారని చెప్పారు. వీటిని పాటించడం ద్వారా తన పనితీరు, ఆలోచనలు, మిగతా 2లో

## ఆఫ్రికా నుంచి భారత్‌కు మరో 8 చీతాలు రాక



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 19)**

భోపాల్: దక్షిణ ఆఫ్రికాలోని బోట్స్‌వానా నుంచి భారత్‌కు మరో 8 చీతాలు రానున్నాయి. రెండు విడతల్లో బోట్స్‌వానా నుంచి రానున్నట్లు మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ పులుల సంరక్షణ అథారిటీసమాచారం ఇచ్చింది. మేలో 4 చీతాలు భారత్‌కు చేరుకుంటాయని అధికారులు తెలిపారు. తర్వాత మరో నాలుగు చిరుతలను తీసుకురానున్నట్లు వెల్లడించారు. కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రి భూపేంద్ర యాదవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నేతృత్వంలో భోపాల్‌లో జరిగిన చిరుత ప్రాజెక్ట్ సమీక్ష సమావేశంలో ఎన్‌టీసీఏ అధికారులు ఈవిషయాన్ని వెల్లడించినట్లు తెలుస్తోంది.

దేశంలో చిరుత ప్రాజెక్ట్ కోసం ఇప్పటివరకు రూ.112 కోట్లకు పైగా ఖర్చు చేశామని, అందులో 67 శాతం మధ్యప్రదేశ్‌లో చిరుత పునరావాసానికి వెల్లిందని అధికారులు తెలియజేశారు. 'ప్రాజెక్ట్ చీతా' కింద చిరుతలను రాజస్థాన్ సరిహద్దును ఆనుకొని ఉన్న గాంధీ సాగర్ అభయారణ్యంలోకి దశలవారీగా తరలించనున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి మధ్యప్రదేశ్.. రాజస్థాన్ మధ్య అంతర్-రాష్ట్ర చిరుత సంరక్షణ ప్రాంతాన్ని ఏర్పాటుచేయడానికి సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరిందని తెలిపారు. మిగతా 2లో

## వక్ఫ్ పోరులో గెలుస్తాం: ఖర్గే

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 19)**




వక్ఫ్ సవరణ చట్టంపై చేపట్టిన పోరులో కాంగ్రెస్, తదితర ప్రతిపక్ష పార్టీలు విజయం సాధిస్తాయని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆశాభావం వ్యక్తంచేశారు. విపక్షాలు లేవనెత్తిన విషయాలకు సుప్రీం కోర్టు ప్రాధాన్యమిచ్చిందని చెప్పారు. వక్ఫ్ ఆస్తులపై ఉద్దేశపూర్వకంగా వివాదాలు రేకెత్తించేందుకే ప్రభుత్వం వక్ఫ్ బై యూజర్ (ఎలాంటి పత్రాలూ లేకున్నా చిరకాలంగా వక్ఫ్‌గా గుర్తింపు పొందిన ఆస్తి) అంశాన్ని లేవనెత్తిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జిల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. "రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసులో మా అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఈడీ చార్జిషీటు దాఖలు చేసింది. దిల్లీ, లఖ్‌నవూ, ముంబయిలలోని నేషనల్ హెరాల్డ్ ఆస్తులను జప్తు చేసింది. ఇలాంటి చర్యలకు భయపడిపోయేది లేదు. వక్ఫ్ చట్టంపై భాజపా, కేంద్ర ప్రభుత్వం ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఈడీ చర్యలతో కాంగ్రెస్‌ను బెదిరించలేరు. నేషనల్ హెరాల్డ్ వ్యవహారంలో భాజపా నేతలు తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది" అని ఖర్గే చెప్పారు. ఏఐసీసీ సమావేశం అహ్మదాబాద్‌లో జరిగిన వెంటనే ఈడీ నుంచి వచ్చిన స్పందన కాకతాళీయం కాదన్నారు. రాయ్‌పుర్‌లో ప్లీనరీ నిర్వహించినప్పుడూ ఈడీ, సీబీఐల ద్వారా తమ నేతలపై దాడులు జరిపి ంచారని, సదస్సు విఫలం కావాలనేదే దాని ఉద్దేశమని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు తమ ఖాతాలను మూసివేయించినా ప్రజలు లోక్‌సభలో రెట్టింపు సీట్లు ఇచ్చారని చెప్పారు.

**25 నుంచి ఆందోళనలు**

ఈ నెల 25 నుంచి 30 వరకు రాష్ట్ర స్థాయిలో, మే 3 నుంచి 10 వరకు జిల్లా స్థాయిలో 'సంవిధాన్ బచావో' (రాజ్యాంగాన్ని రక్షించండి) పేరుతో ర్యాలీలు నిర్వహించాలని ఈ సమావేశం నిర్ణయించింది. మే 20 నుంచి 30 వరకు ఇంటింటికీ వెళ్లి పార్టీ సందేశాన్ని చేరవేస్తారు. డీసీసీల స్థాయిలోనూ రాజకీయ వ్యవహారాల కమిటీలను ఏర్పాటుచేస్తారు.

## మొదటిపేజీ తరువాయి

# 75 ఏళ్ల నవయువ నాయకుడు

సంస్కరణలకు ఊతమిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు. నాడు చంద్రబాబు నేతృత్వంలోని కమిటీయే టెలికాం రంగంలోకి ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇచ్చింది. ప్రధాని మోదీ హయాంలో నోట్ల రద్దు తర్వాత డిజిటల్ చెల్లింపులపై కమిటీ ఛైర్మన్‌గా ఉండి తగిన సిఫార్సులు చేసిందీ చంద్రబాబే.

**చంద్రబాబు ఓ విజనరీ..**

చంద్రబాబు విజనరీ. ఒక ముఖ్యమంత్రి ఆర్థిక అంశాలపై ఇంత సమగ్రంగా విశ్లేషించి ప్రజంటేషన్ ఇవ్వడం ఎంతో అరుదు. ఇలాంటి నాయకులు ఒకరిద్దరు తప్ప లేరు. రాజధాని అమరావతి ప్రణాళికపై ఒక వీడియో ప్రదర్శించి, చూపారు. ఆ వీడియో అందరూ చూడాలి. చంద్రబాబు ఎప్పటి నుంచో నాకు తెలుసు. ఆయన అనేక కమిటీలకు నేతృత్వం వహించారు. అనేక కీలక సిఫార్సులూ చేశారు.

గతంలో నీతిఆయోగ్ ఉపాధ్యక్షులుగా పని చేసి, ప్రస్తుతం 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌గా ఉన్న పనగడియా తాజాగా విలేకర్ల సమావేశంలో చేసిన వ్యాఖ్యలివి.

**అవగాహన, సమర్థత, అనుభవం మూర్తీభవించిన నేత**

నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం, అభివృద్ధిపై అపార అవగాహన, రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే సమర్థత ఉన్న వ్యక్తి చంద్రబాబు. ఆయన దార్శనికతకు సైబరాబాద్ నిదర్శనం. మంత్రివర్గ సమావేశాల్లో కూడా చూస్తుంటాను. సీనియర్ ఐఏఎస్ అధికారుల కన్నా ఆయనకు అనేక అంశాలపై అవగాహన, పట్టు ఎక్కువ. ఆయన అనుభవాన్ని ఎక్కడా పక్కన పెట్టలేం. ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ స్థిరమైన ఆనందం కోసం మరో దశాబ్దన్నర కాలం చంద్రబాబు సీఎంగా ఉండాలి. ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఆయన మరో 15 ఏళ్లు పని చేయాలి.

## నాలుగున్నరేళ్లలో అల్లోపతి ఔషధాల నుంచి బయటపడ్డా

నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో గొప్ప గుణాత్మక మార్పు వచ్చిందని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన ఉజ్వల యోజన, ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా కార్యక్రమాలు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు, మరుగుదొడ్ల ఏర్పాటుకు అమలు చేస్తున్న పథకాలు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించినవని అమిత్ షా వివరించారు. కాలేయ ఆరోగ్యంపై వ్యంగ్యచిత్రమాలికను ఆయన ప్రారంభించారు. తనను ఉద్దేశించిన కార్టూన్లు సహా వ్యంగ్య చిత్రాలన్నింటినీ తాను ఆస్వాదిస్తానని తెలిపారు. కాలేయం ప్రాముఖ్యాన్ని తెలియపరచడంలో కార్పొరేట్ సంస్థలూ భాగం పంచుకోవాలని కోరారు. సమగ్ర ఆరోగ్యరక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు.

## ఆఫ్రికా నుంచి భారత్‌కు మరో 8 చీతాలు రాక

ప్రస్తుతం కునో నేషనల్ పార్క్‌లో 26 చిరుతలు ఉన్నాయని అటవీ అధికారులు పేర్కొన్నారు. వాటిలో 16 బహిరంగ అడవిలో.. 10 ఎన్‌క్లోజర్లలో ఉన్నాయి. ఆడ చీతాలు జ్వాలా, ఆశా, గామిని, వీరా పిల్లలకు జన్మనిచ్చాయి. కునోలో చిరుత సఫారీని ప్రారంభించడానికి అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సిఉంది.

## 7 గంటలు.. 100కు పైగా ప్రశ్నలు

అధికారులు ప్రశ్నించారు. మిథున్‌రెడ్డి సిట్ కార్యాలయంలో మొత్తం ఎనిమిది గంటలపాటు ఉన్నారు. భోజన విరామం గంట మినహా ఏడు గంటలపాటు అధికారులు ఆయన్ను న్యాయవాదుల సమక్షంలో ప్రశ్నించారు. విచారణ ముగిశాక ఆయన చెప్పిన వివరాల ఆధారంగా వాంగ్మూలాలు సిద్ధం చేసి వాటిపై సంతకాలు తీసుకున్నారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని, రావాల్సి ఉంటుందని చెప్పారు. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సిట్ అధికారులు మిథున్‌రెడ్డిని అడిగిన ప్రశ్నలు, వాటికి ఆయన సమాధానాల వివరాలివి..

# లాడ్జిలు, హోటళ్లను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

### ప్రతీ లాడ్జిలోను సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)
నేర నియంత్రణ,చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జి, డార్మిటరీస్, హోటల్‌లను శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలలో బస చేసిన వ్యక్తుల వివరాలను పరిశీలించి, కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. అదేవిధంగా రాత్రి వేళలో బస చేసిన ప్రయాణికులను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి, అనుమానాస్పద వ్యక్తులు యొక్క వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయటం నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.డార్మిటరీస్, హోటల్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు ఇంటూరి, సోమిరెడ్డి

### భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష











(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 19)
వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు ఇంటూరి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలకు వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బ్రాండ్ చంద్రబాబు నాయుడు

### సీబీఎన్ 35 ఏళ్ల వయస్సులో ఉన్నప్పటి నుంచే ఆయనతో నడుస్తున్నా
### ప్రజలందరి ఆశీస్సులు ముఖ్యమంత్రికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా
### తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాళెంలో
### గిరిజనుల మధ్య సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు
### నిర్వహించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
### ముఖ్యమంత్రి పుట్టినరోజు సంబరాల్లో ఆనందంగా భాగస్వాములైన గిరిజన బిడ్డలు
### గిరిజన మహిళలకు చీరలు, చిన్నారులకు నోటు పుస్తకాలు,
### పెన్నులతో పాటు మిఠాయిలు అందజేసిన సోమిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 19)
మా నాయకుడు చంద్రబాబు నాయుడి పుట్టినరోజు వేడుకలను గిరిజన బిడ్డల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు 35 ఏళ్ల వయస్సులో ఉన్నపటి నుంచి ఆయన వెంటే నడుస్తున్నాని గుర్తు చేసుకున్నారు. నా రాజకీయ జీవితం ఆరంభం నుంచి ఒకే నియోజకవర్గం, ఒకే పార్టీ, ఒకే నాయకత్వంలో కొనసాగుతున్నందుకు గర్వపడుతున్నానన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు నాయకత్వంలో పనిచేసే అవకాశం కూడా నాకు లభించిందని గొప్పగా చెప్పుకునేందుకు సంతోషిస్తున్నామన్నారు. అభివృద్ధి కోసం నిరంతరం తపించే చంద్రబాబు నాయుడు పేరు చెబితేనే హైటెక్ సిటీ, అమరావతి రాజధాని, త్వరలో పూర్తికావస్తున్న పోలవరం ప్రాజెక్టు..ఇలా ఎన్నో గుర్తుకొస్తాయన్నారు. నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు నాయుడు గతంలో చేపట్టిన వివిధ సంస్కరణలు, కీలక నిర్ణయాల కారణంగా ఈ రోజు లక్షల మంది సాఫ్ట్




వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు . అభివృద్ధికే కాదు, సంక్షేమానికి కూడా ఆయన మారుపేరు. ఈ రోజు సామాజిక పింఛన్ లబ్ధిదారులు అందుకుంటున్న రూ.4 వేలలో రూ.2840 పెంచిన ఘనత చంద్రబాబు నాయుడిదేనన్నారు. గత ప్రభుత్వం నామరూపాలు లేకుండా చేసిన అనేక వ్యవస్థలను మళ్లీ గాడిలో పెడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్లను పునరుద్ధరించి ఆయా వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నారు. నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ సహకారం, సమన్వయంతో ఏపీని దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దే కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. ప్రజలందరి ఆశీస్సులు చంద్రబాబు నాయుడుకు, తెలుగుదేశం పార్టీకి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.



# మాలకొండను దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల దంపతులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)
టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు,సతీమణి దామచర్ల నాగ సత్యలతల పెళ్లిరోజు సందర్భంగా శనివారం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహస్వామి



దేవస్థానంలో పూజ కార్యక్రమంలో వారు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం దామచర్ల జనార్ధన్ రావు దంపతులకు భారీ గజమాలతో సత్కరించారు.





షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పేదలకు అండగా డిజేఆర్ ట్రస్ట్

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
## ఒంగోలులో 25 ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)
డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలులో చలి వేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ దామచర్ల నాగసత్యలత, ట్రస్ట్ చైర్మన్ అనీషాలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ముందుగా బీకే అపార్ట్మెంట్స్ వద్ద చలి వేంద్రాన్ని ప్రారంభించారు. మంచి నీటితోపాటు మజ్జిగను కూడా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అందించారు. ఆ తర్వాత కలెక్టరేట్, కోర్టు సెంటర్, కొణిజేడు బస్టాండు, కర్నూలు రోడ్డు ఫ్లే ఓవర్ బ్రిడ్జి, గుంటూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద చలి వేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజేఆర్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ నాగసత్యలత మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఒంగోలు నగరంలో 25 చలి వేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇతర ప్రాంతాల నుండి ఒంగోలుకు పనులకు వచ్చేవారు, రోజువారీ పనులు చేసుకునే వారికి సకాలంలో చల్లటి నీటిని అందించాలన్న ఉద్దేశ్యంతో వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు చలి వేంద్రాలు నడుస్తాయని స్పష్టం చేశారు. తమ ట్రస్ట్ ద్వారా వంద మంది పేద విద్యార్థులకు ఇంటర్ వరకు చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పేద,చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు

4

# రాష్ట్రాన్ని దివాలా తీయించిన వైసీపీ

## నేడు అభివృద్ధి జరుగుతుంటే టీడీపీ ప్రభుత్వంపై నిందలు
## టీడీపీ నాయకులు దాన్ని తిప్పి కొట్టాలని
## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు
## మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం
## ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఏప్రిల్ 19)
గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించిందని, దాన్ని చక్కదిద్దుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కొనకనమిట్ల మండలంలోని గొట్లగట్టు గ్రామంలో కొనకనమిట్ల మండల మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కొనకనమిట్ల మండలంనకు మంజూరైన 34 మంది లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్‌ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక వైసిపి నాయకులు లేనిపోని నిందలు తెలుగుదేశం ప్రభుత్వంపై వేస్తున్నారని తెలుగుదేశం నాయకులు దాన్ని తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే కందుల పిలుపునిచ్చారు. ఒక్క కొనకనమిట్ల మండలంలోని రాబోయే రోజుల్లో 3 బయోగ్యాస్ ప్లాంట్లు దాదా 1500 కోట్ల రూపాయలతో రిలయన్స్ వారు శంకుస్థాపన చేయబోతున్నారని, తద్వారా దాదాపు 2 వేల కుటుంబాలకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని ప్రత్యక్షంగా 500 మందికి ఉపాధి చేకూరుతుందని పరోక్షంగా 2000 మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. దీని ద్వారా రైతులకు సంవత్సరమునకు ఒక్కో ఎకరమునకు 30 వేల రూపాయలు కౌలు రిలయన్స్ సంస్థ వారు చెల్లిస్తారని దీని ద్వారా వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. మొన్న అమెరికాలో పర్యటించినప్పుడు కూడా అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిసి వెనుకబడిన ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పాలని వెలుగొండ పూర్తయితే నీటికి కరువు ఉండదని విన్నవించామని తెలియజేశారు. మూడు నెలల కుట్టు మిషన్ శిక్షణ పూర్తి అయిన తర్వాత మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 2024 -25 ఆర్థిక సంవత్సరంలో మూడు నెలలకు మాత్రమే ఈ బీసీ కార్పొరేషన్ లోన్లు అందించామని ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక మొత్తంలో బీసీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండలం అధికారులు, లబ్ధిదారులు, తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఈశ్వరమ్మ, తహశీల్దార్ సురేష్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, చినారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పరిటాల సుబ్బయ్య, మువ్వ కాటంరాజు, కనకం నరసింహారావు, వెలుగొండ దేవస్థాన ఛైర్మన్ కుందురు కాశిరెడ్డి, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలి

## రోజువారిగా పురోగతి సాధించాలి
## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)
జిల్లాలో పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలని, రోజువారిగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశమై జిల్లాలో పీ.ఎం. సూర్య ఘర్ పథకం అమలు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 78,766 దరఖాస్తులు రాగా, అందులో 1115 దరఖాస్తులు గ్రౌండింగ్ చేయగా, 736 మందికి సబ్సిడీ జమ కావడం జరిగిందన్నారు. నియోజక వర్గానికి 10 వేల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, అందుకనుగుణంగా మండలాల వారీగా, గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాలికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో తూర్పు నాయుడుపాలెం, శంఖవరం, నాగంబొట్లపాలెం, సింగరాయకొండ, బేస్తవారిపేట గ్రామాలను ప్రత్యేక గ్రామాలుగా ఎంపిక చేసి 5 గ్రామాలలో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతిపై ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడైనా సబ్సిడీ రిలీజ్ చేయడంలో సమస్యలు ఉంటే వెంటనే ఎల్డిఎం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో అన్నీ వర్గాల ప్రజలను, ప్రజా

4





# ఒంగోలు కార్పోరేషన్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు భాగస్వాములు కావాలి

## జిల్లా ఇంచార్జి అధికారి, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)
స్వచ్ఛత కార్యక్రమంలో 15వ స్థానంలో ఉన్న ఒంగోలు కార్పోరేషన్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని జిల్లా ఇంచార్జి అధికారి, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఒంగోలు పివిఆర్ హై స్కూల్ నుండి కొత్త కూరగాయల మార్కెట్ వద్ద గల ఈ వ్యర్థాల సేకరణ కేంద్రం వరకు ఈ వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీ సైక్లింగ్ చేయడం అనే నినాదంతో నిర్వహించిన ర్యాలీనీ జిల్లా ఇంచార్జి అధికారి, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల సేకరణ కేంద్రం ను ప్రారంభించి మొక్కలను నాటారు. అనంతరం షాదీఖానాలో ఈ వ్యర్థాల నిర్వహణ పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అధికారి మరియు మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది ఒక రోజుతో వచ్చేది కాదని, అది జీవితంలో భాగం కావాలన్నారు. 2014లో అక్టోబర్ 2న ప్రధాన మంత్రి స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు, ప్రజల భాగస్వామ్యంతో పాటు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంత అవుతుందని చెప్పడం జరిగిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను తీసుకొచ్చినప్పుడు 10 సూత్రాలలో స్వచ్ఛత అనే అంశాన్ని 9వ సూత్రంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని (తరువాయి 4లో...)

## రాష్ట్రాన్ని దివాలా తీయించిన వైసీపీ







## పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలి



ప్రతినిధులను భాగస్వాములను చేసి అన్ని గ్రామాల్లోనూ సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సౌర విద్యుత్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలను, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని ప్రజలకు వివరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. వెండర్స్ వారిగా రిపోర్ట్ అందించాలని, వెండర్స్ అందరూ వారికి కేటాయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఈ పథకం అమలులో ప్రతిరోజు పురోగతి రావాలని, రోజువారిగా సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, ఎల్డిఎం రమేష్, సోలార్ విద్యుత్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి

(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఏప్రిల్ 19)

స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మండల కేంద్రము, అన్ని గ్రామ పంచాయతీలలో ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లకు తరలించి రీసైక్లింగ్ చేయడం జరుగుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ వరదా సుబ్బారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడి ప్రక్కన పడేసినటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులైన వాటిని ఈరోజు సేకరించడం జరిగింది వీటిని తిరిగి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్స్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, పంచాయతీరాజ్ ఏఈ అల్లా బక్షు, ఏపీఓ ఆంజనేయరాజు, హౌసింగ్ ఏఈ ఎలమంద, పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ ముక్కంటి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఒంగోలు కార్పోరేషన్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు భాగస్వాములు కావాలి





నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేడు ఎలక్ట్రానిక్స్ వినియోగం రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో ఈ వేస్ట్ అనేది పెద్ద సమస్యగా మారుచున్నదన్నారు. నిరుపయోగంగా వున్న ఈ వ్యర్థాలను సురక్షితంగా రీ సైక్లింగ్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. చెత్తను చెత్తగానే పడవేస్తే అది వాసన వచ్చి రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాని ఆ చెత్తను సక్రమంగా సురక్షితంగా ప్రాసెస్ చేస్తే ఆ చెత్త నుండి మనం సంపదను రాబట్టవచ్చున్నారు. వంద శాతం డోరు టు డోరు చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా సేకరించినప్పుడే అది సాధ్యమౌతున్నారు. నేడు ఇండోర్ నగరంలో వంద శాతం డోరు టు డోరు చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా సేకరించడం జరుగుచున్నదన్నారు. గత 5 సంవత్సరాల నుండి ఇండోర్ నగరం స్వచ్ఛ కార్యక్రమంలో మొదటి స్థానంలో నిలుస్తున్నదన్నారు. ఒంగోలు నగరం కూడా ఇండోర్ నగరం మాదిరిగా మొదటి స్థానంలో నిలిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నేడు రాష్ట్రంలోని అన్నీ మునిసిపాలిటీల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా, సానిటేషన్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా 10 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, అందులో భాగంగా ఒంగోలు నగరానికి 410 కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమంలో 15వ స్థానంలో వున్న ఒంగోలు కార్పోరేషన్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. అందులో బాగంగా ఈ నెల ఈ వేస్ట్ చెక్ అనే అంశంతో కార్యక్రమాన్ని నిర్వహించుకొంటు ర్యాలీ ను, ఈ వేస్ట్ నిర్వహణ పై అవగాహన కార్యక్రమాన్ని మరియు అన్నీ శాఖల జిల్లా అధికారులకు కాలుష్య నియంత్రణ మండలి వారి ద్వారా ఈ వేస్ట్ నిర్వహణ పై అవగాహన సమావేశాన్ని కూడా జరుపుకోవడం జరిగిందన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఈ వేస్ట్ పెరుగుచున్నదన్నారు. గ్లోబల్ ఈ వేస్ట్ మానిటర్ అనే సంస్థ 2024 లో సర్వే చేయడం జరిగిందని, ఈ సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 65 మిలియన్ కేజీల ఈ వ్యర్థాలు వస్తున్నట్లు తెలపడం జరిగిదన్నారు. అందులో 20 శాతం మాత్రమే సురక్షత పద్దతిల్లో రీ సైక్లింగ్ చేయడం జరుగుచున్నదన్నారు. మనదేశంలో కూడా ఈ వ్యర్థాల నిర్వహణ అనేది మనందరి ముందు ఉన్న పెద్ద సవాల్ అని కలెక్టర్ అన్నారు. ఈ సమస్యను సురక్షితంగా నిర్వహణ చేయాలన్న లక్ష్యంతో ఒంగోలు నగరంలోని 3 త్రిబుల్ ఆర్ సెంటర్లను ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 10 వేల జనాభా పైబడి వున్న గ్రామపంచాయతీ ల్లో కూడా ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా ఈ వ్యర్థాల నిర్వహణ పై మెప్మా సిబ్బందికి కూడా శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వ్యర్థాలను సరిగా, సురక్షితంగా రీసైక్లింగ్ చేయకపోతే వాతావరణం కలుషితం కావడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి హానికరం కలిగే అవకాశం ఉందన్నారు. మన ఒంగోలు కార్పోరేషన్ స్వచ కార్యక్రమంలో 15 స్థానంలో వుందని, దాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ, మన పరిసరాలు, మన ఊరు పరిశుభంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. మన ఇల్లు, మన వీధి, మన ఊరు, మన జిల్లా, మన రాష్ట్రం పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ భాద్యతతో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛ కార్యక్రమంలో ఒంగోలు కార్పోరేషన్ ను మొదటి స్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని, అలాగే నగర ప్రజలు కూడా తమ ఇంటిని ఎలాగైతే శుభ్రంగా ఉంచుకుంటామో, అలాగే మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా తమవంతు భాద్యతతో ముందుకు రావాలన్నారు. చెత్తతో పాటు ఈ వ్యర్థాల పై ప్రజల్లో మార్పు, అవగాహన వచ్చినప్పుడు సాధ్యమౌతుందన్నారు. ఒంగోలు కార్పోరేషన్ పరిధిలో డ్రైనేజి వ్యవస్థ కూడా మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు.

నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, ప్రపంచీకరణలో భాగంగా రోజు రోజుకు ఎలక్ట్రానిక్స్ వస్తువుల వినియోగం పెరుగుచున్న తరుణంలో, ఆ వస్తువులు పాడైపోయినప్పుడు వాటిని ఇంట్లోనే నిల్వ చేసుకోకుండా ఎప్పటికప్పుడు సురక్షితంగా రీ సైక్లింగ్ చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, ప్రజలు ఈ విషయాలపై అవగాన కల్పించుకొని ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. నేడు ఒంగోలు కార్పోరేషన్ పరిధిలో రోజుకు సుమారు వెయ్యి టన్నుల చెత్త రావడం జరుగుచున్నదని, ప్రజలు కూడా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా వేరుచేసి మునిసిపల్ సిబ్బందికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనతో నెలకొక థీమ్ తో ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు.

ఇలాంటి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యం ఉన్నపుడే అవి విజయవంత మౌతాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, డివిజన్ కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు నారాయణ, శ్రీహరి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జేడి డా బేబీ రాణి, డిటిసి సుశీల, డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అంజల, ఐసిడిఎస్ పిడి హేన సుజన, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా డిజేఆర్ ట్రస్ట్

చేపట్టనున్నట్లు నాగసత్యలత వివరించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ గత రెండేళ్ల నుంచి డీజే ఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తోపుడు బండ్లు, గొడుగులు, పేద విద్యార్థులకి చదువు, జాబ్ మేళా, ఉచిత వైద్య శిబిరాలు వంటి నిర్వహిస్తూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా అందిస్తున్నారని చెప్పారు. పేదలకు ఏది అవసరం ఉంటే వాటినన్నించేందుకు డిజేఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఒంగోలులో వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో 25 ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరావు, బండారు మదన్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.











## ఈ-వ్యర్థాల కాలుష్యంతో ముందుతరాల భవిష్యత్తుకే తీరని చేటు

### సమర్థ నిర్వహణకు చీఫ్ విప్ జీవీ, ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి పిలుపు








(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 19)


రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా పేరుకుని పోతున్న ఈ వ్యర్థాలతో భవిష్యత్ తరాలకు తీరని చేటని, సమర్థ నిర్వహణ పరిష్కారమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనే యులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, పరిసరాలను కూడా అలానే చూసుకున్నప్పుడు, ఈ- వ్యర్థాలపై అవగాహనతో మెలిగినప్పుడే ముప్పు తప్పించుకోగలమన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో ఎంపీలావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌ను ఎంపీ లావు, చీఫ్‌విప్ జీవీ ప్రారంభించారు. అధ్యాపకులు, విద్యార్థులు, కూటమినేతలతో కలిసి పరిసరాలలో చెత్త శుభ్రం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రీ సైకిల్, రీప్రాసెస్, రీ యూజ్ విధానం, డస్ట్ బిన్స్ వాడకం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ లావు ప్రతి ఇంట్లో ఈ-వేస్ట్‌ను సమర్థంగా నిర్వహించుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 80లక్షల టన్నుల వరకు సాధారణ వ్యర్థాలు పేరుకుపోయాయని, వాటికి ఈ-వ్యర్థాల ను కలిస్తే సమస్య తీవ్రం అవుతుందన్నారు. వ్యర్థాల కారణంగా కొన్నిప్రాంతాల్లో మనుషులు నివసించలేని దుస్థితి ఇప్పటికే చూస్తున్నామని, భవిష్యత్ అలా కాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. ఇంట్లోనే తడి, పొడి చెత్తను వేరుచేస్తున్నట్లే ఈ వ్యర్థాలనూ జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలన్నారు. చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ ఆరోగ్యం బావుండాలంటే ముందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దిల్లీ లాంటి ప్రాంతాల్లో కాలుష్యంతో ఊపిరితిత్తులు సహా అనేక అనారోగ్యాలు వస్తున్నాయని, మరణాలు సంభవిస్తున్నాయని, క్యాన్సర్లు ప్రబలుతున్నాయన్నారు. అందుకే ప్రపంచంలోని అనేక దేశాలు వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణపై దృష్టి పెట్టాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టినట్లు 2047కల్లా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో స్వచ్ఛాంధ్ర కీలక భూమిక పోషించనుందన్నారు. ట్యూబ్ లైట్లు, మొబైల్ ఫోన్లు, వైర్లు, పాతటీవీ లు, బ్యాటరీలు అనేకరూపాలైన ఈ-వ్యర్థాలను మున్సిపల్ సేకరణ కేంద్రాల్లోనే ఇవ్వాలని కోరారు. స్వచ్ఛత, ఈ వ్యర్థాల నిర్వహణ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులతోనే కాక... ప్రజలూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రతివార్డు, ప్రతివాడలో ఈ-వ్యర్థాలపై అవగాహన కల్పించాలని, స్వచ్ఛాంధ్రలో వినుకొండపట్టణాన్ని ముందు నిలపాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ పరిశుభ్రత ప్రాధాన్యతను పిల్లలకు విద్యార్థి దశ నుంచే తెలియజేయాలన్నారు. స్వచ్ఛ దివస్ ఒక సామాజిక కార్యక్రమం అని.. ప్రభుత్వాలు ఒక్కటే ఈ పని చేయలేవన్నారు. ఇంట్లోని వ్యర్థాలు వేరు చేసి ఇవ్వాలని, ఇంట్లో చెత్తను కాల్వల్లో వేయకూడదని సూచించారు. ఈ-వేస్ట్‌ను సమర్థందా రీ సైకిల్ చేసుకుంటే సంపద సృష్టికి కూడా అవకాశం ఉంటుందని, అలాకాదని ఎక్కడబడితే అక్కడ పడే సి అనర్థాలను కొనితెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం సుభాష్ చంద్రబోస్, ఇస్మాయిల్, విద్యాశాఖ అధికారి జఫరుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, అంకితభావాల్లో నేటితరానికి మార్గదర్శి గన్నమనేని వెంకయ్య



## విగ్రహావిష్కరణలో ఆయన సేవల్ని కొనియాడిన ఎంపీ లావు, చీఫ్ విప్ జీవీ





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 19)

ప్రజా జీవితం, రాజకీయాల్లా క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే విషయంలో గన్నమనేని వెంక య్యనేటితరానికి మార్గదర్శి అని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అధికారం లో ఉన్నా లేకున్నా నిజమైన కార్యకర్తగా, నాయకుడిగా వెంకయ్య సేవలు వెలకట్టలేనివి అన్నా రు. వినుకొండ పట్టణంలోని వెన్నెల సూపర్ మార్కెట్ ఎదురుగా కాలువ కట్ట వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నమనేని వెంకయ్య విగ్రహాన్ని శనివారం వారివురు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా రెడ్డి మరో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వెంకయ్య విగ్రహం ఏర్పాటుకు సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభి నందనలు తెలిపారు. మిలటరీ నుంచి వచ్చి సర్పంచ్‌గా, మండలస్థాయి నాయకుడిగా, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా ఆయన ఎదిగిన క్రమంలో వెంకయ్య అందర్నీ కలుపుకుని ముందుకు వెళ్లారన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీతో పాటు వ్యక్తిగతంగా తనకూ తీరని లోటని నివాళులు అర్పించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన మరసటి రోజే వచ్చి పార్టీ ఆఫీస్ వద్ద కూర్చుకుని వైకాపా ప్రభుత్వం నియంత పోకడలకు ఎదురునిలిచి పోరాడారన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గన్నమనేని వెంకయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఆయన నిబద్ధత, కార్యదీక్ష ఆదర్శనీయం, వారి ఆశయాలు కొనసాగించడం మనందరి బాధ్యత అన్నా రు. ప్రజల కోసం పని చేసినవారికి మాత్రమే వెంకయ్య తరహాలో గౌరవం లభిస్తుందని.. నేటి తరం అందరికీ అదే స్ఫూర్తి కావాలన్నారు. ఆయనకు ఇలాంటి మంచి కార్యక్రమాల ద్వారా నిజమైన నివాళి ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, బిజెపి నాయకులు లెనిన్, జనసేన నాయకులు నాగ శీను రాయల్, నిస్సంకర శ్రీనివాసరావు, రాపర్ల జగ్గారావు, లాయర్ రామకోటేశ్వరరావు, లాయర్ సైదారావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి బాలయ్య, పివి సురేష్ బాబు,అయినాల కోటేశ్వరరావు, వేణు, కాటన్ కోటేశ్వరరావు కిషోర్,స్థానిక, సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఈసీ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ చాతుర్యను సత్కరించిన హెచ్‌జేఎల్‌ఏ సంఘం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 19)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెచ్‌ఈసీ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ కుమారి తమ్మినేని చాతుర్యను హెచ్‌జేఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి గోపీ చంద్ ప్రకాష్ కలిసి హెచ్‌జేఎల్‌ఏ సంఘం పక్షాన శు భాకాంక్షలు తెలిపి దుస్సాలువాతో సత్కరించారు. ఈ



సందర్భంగా హెచ్‌జేఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌జేఎల్‌ఏ సంఘం పక్షాన తమ్మినేని చాతుర్యకు ప్రోత్సాహకంగా రూ.5,000 నగదు అందించటం జరిగింది. భవిష్యత్తులో సివిల్స్ సాధించాలన్న విశ్వాసంతో వున్న చాతుర్యకు రాష్ట్ర చరిత్ర జూనియర్ లెక్చరర్ల సంఘం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. అనంతరం విద్యా బుద్దులు నేర్పి ప్రోత్సాహం అందించిన కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకులు అంబటిపూడి తిరుపాలుని హెచ్‌జేఎల్‌ఏ సంఘం పక్షాన దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు చరిత్ర అధ్యాపకుడు షేక్ షేక్షావలి, కంభం ఉర్దూ మీడియం చరిత్ర అధ్యాపకులు సయ్యద్ మాలిక్ అహ్మద్, అర్ధ శాస్త్ర అధ్యాపకులు వల్లూరయ్య, చాతుర్య తండ్రి తమ్మినేని లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్లో హిందువులను రక్షించాలి

### మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలి

### బెంగాల్లో హిందువుల పై దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ ధర్నా

### బెంగాల్‌ను మరో కాశ్మీర్ కానివ్వం

### నినాదాలతో మార్మోగిన ప్రకాశం భవనం కలక్టరేట్ ప్రాంతం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

పశ్చిమబెంగాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సపోర్టుతో అక్కడి ముస్లింలు దేశంలో చొరబడిన రోహింగ్యాలు హిందువులపై దాడులు చేస్తు, హిందువులకు చెందిన వేలాది ఎకరాల పంటపొలాలను ధ్వంసం చేస్తూ... హిందులను గ్రామాల నుండి తరిమివేస్తు బెంగాల్‌ను మరో కాశ్మీరుగా చేస్తున్న నేపథ్యంలో బెంగాల్ హిందువులను రక్షించని మమతా బెనర్జీ పాలనను రద్దుచేసి వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని, హిందువులను రక్షించాలని, అక్రమ చొరబాటుదార్లు రోహింగ్యాలను దేశం నుండి తరిమికొట్టాలని కోరుతూ... విశ్వహిందూ పరిషత్ ఒంగోలు జిల్లా అధ్యక్షుడు తూనుగుంట మల్లికార్జునరావు నేతృత్వంలో ప్రకాశం జిల్లా కలెక్టరేట్ ప్రకాశం భవనం – ధర్నాస్థలి వద్ద విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో చింతలపూడి శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రాంత సత్సంగ ప్రముఖ్ సోమ సుబ్బారావు మాట్లాడుతూ వక్ఫ్ చట్టం సవరణలు పార్లమెంట్ చట్టసభల్లో ఆమోదం పొందిన తరువాత దేశంలోని ముస్లిమ్స్, తమ అధిక జనాభా గల పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అరాచకాలు సృష్టిస్తూ, హిందువుల ఇళ్లను దోచుకుంటూ, హిందువులను ఇళ్ల నుండి తరిమివేస్తూ... మహిళలను పిల్లలను హింసిస్తూ, పంట పొలాలను సైతం ధ్వంసం చేస్తున్న వారిని శిక్షించాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి అక్రమ చొరబాటుదారులు , అరాచక ముస్లిం మూకలకు సపోర్టుగా ఉండి పైశాచిక ఆనందాన్ని పొందుతున్న తరుణంలో విశ్వహిందూ పరిషత్ పశ్చిమబెంగాల్లో మమతా బెనర్జీ పాలనను భర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ఆయా జిల్లాల్లో కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించారని తెలిపారు. ఆ నేపథ్యంలో నేడు కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం పంపామని తెలిపారు. విహెచ్పి జిల్లా కార్యదర్శి ఈమని బలరాం మాట్లాడుతూ బెంగాల్లోని హిందువులను రక్షించేలా, అరాచక శక్తులను తుదముట్టించే విధంగా... బెంగాల్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన అమలు చేయాలని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు జిల్లా కలెక్టర్ ద్వారా వినతి పత్రం పంపించామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జున రావు, కార్యదర్శి ఈమని బలరాం, సాధు శ్రీనివాసగుప్తా, పసుమర్తి వెంకటేశ్వర్లు, వేమూరి చక్రధర పెరుమాళ్ళు, సుంకు రఘు, త్రిపుర భైరవేశ్వరానంద స్వామి, యం. వేంకటేశ్వర్లు, వేంకటేశ్వరరెడ్డి, బోయపాటి రవి, బి విజయరావు, తీగల సత్యవతి, జువ్విగుంట కోటేశ్వరి, దేసు వెంకయ్య, చీమకుర్తి శివప్రసాద్, ధనిశెట్టి రామునాయుడు, ప్రచార ప్రముఖ్ రాధా రమణ గుప్తా జంధ్యం తదితర విశ్వహిందూ పరిషత్ కారాయకర్తలు, హిందూ బంధువులు పాల్గొన్నారు.






# క్విస్, నెక్టార్ మధ్య డ్రోన్ ప్రాడెక్ట్ డెవలప్‌మెంట్ పై ఎంవోయూ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, మేఘాలయా షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ సెంటర్ ఫర్ టెక్నాలజీ అండ్ రీచ్ (నెక్టార్) మధ్య డ్రోన్ ప్రాజెక్ట్ డెవలప్ మెంట్ పై ఎంవోయూ జరిగినట్లు విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి తెలియజేశారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, కళాశాలలో డ్రోన్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, డ్రోన్ ప్రాడెక్ట్ డెవలప్ మెంట్ సెంటర్ పెట్టేందుకు నెక్టార్ సహకారం అందించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు రెండు సంస్థలు పరస్పరం ఒప్పంద పత్రాలు మార్చుకున్నాయి. ఎంవోయూ సందర్భంగా మాట్లాడిన విద్యాసంస్థల ఛైర్మన్ సూర్య కల్యాణ్ చక్రవర్తి రానున్న రోజుల్లో డ్రోన్ టెక్నాలజీ ఇంకా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందుకోసమే క్విస్ కళాశాలలో డ్రోన్ డెవలప్ మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వివిధ సెంటర్లను వెతుకున్న తరుణంలో నెక్టార్ గురించి తెలిసిందని చెప్పారు. అలా నెక్టార్‌తో ఇప్పుడు ఒప్పందం కుదిరిందని అన్నారు. ఈ టెక్నాలజీలో మెళకువలు, ఆపరేటింగ్ తదితర అంశాలను విద్యార్థులకు అందిస్తామని తద్వారా కమ్యూనిటీకి కూడా సాయపడతామని అన్నారు కల్యాణ్ చక్రవర్తి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెక్టార్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అరుణ్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఎన్నో కాలేజీలను తమను సంప్రదించామని, కానీ క్విస్ కళాశాల యాజమాన్యం ఎంతో ఆసక్తిగా తమని సంప్రదించిందని అన్నారు. ప్రిమియమ్ కళాశాలల్లో క్విస్ కూడా ఒకటని ఇక్కడికి వచ్చి చూశాక అర్థం అయ్యిందని, రిసర్చ్ కి ఇస్తున్న ప్రాధాన్యత చాలా బాగుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక సెమినార్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్, డీపీఎస్ ఆర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ప్లానింగ్ డాక్టర్ చల్లారామ్, డీన్ డాక్టర్ సత్య మెహర్, డైరెక్టర్లు, డీన్‌లు, హెచ్‌వోడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## బల్లిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ పక్షోత్సవం






(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 19)

ఈ నెల 19వ తేదీ శనివారం "పోషణ పక్వాడ పక్షోత్సవం" కార్యక్రమంలో భాగంగా బల్లిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణులు, తల్లులు, కిషోర్ బాలికలు, గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి, మహిళ గర్భవతి అయిన దగ్గర నుంచి బిడ్డకు రెండేళ్లు నిండే వరకు మధ్య ఉన్న కాలం వెయ్యిరోజులని, ఈ రోజుల్లో తల్లి బిడ్డకు అందే పోషణ వల్ల తల్లి ఆరోగ్యం, శిశువు శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడటమే గాక, వారి ఎదుగుదల, ఆరోగ్యం, చదువు నేర్చుకునే సామర్థ్యం మీద ప్రభావం చూపుతుందని అన్నారు. సరైన పోషణ లేకపోతే కలిగే పర్యవసానాలను గురించి వివరించిరి. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారమును గర్భిణీ స్త్రీలు ,బాలింతలు తప్పనిసరిగా తినాలన్నారు. పిల్లలందరినీ పాఠశాలకు పంపి చదివించాలని, పనుల కు పంప కూడదని, బాల్యవివాహాలు చేయవద్దని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి బంగారు బాల్యంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కొండారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు షర్మిల, అరుణ, సుజాత, శివకుమారి, గ్రామంలో గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, గ్రామ పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

## 21న ప్రభుత్వ చర్యలకు నిరసనగా కరేడు గ్రామ ప్రజలు ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 19)

ఈ నెల 21వ తేదీ సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోలార్ , భారత్ పెట్రోలియం పరిశ్రమలకు భూసేకరణ చేస్తున్న ప్రభుత్వ చర్యలకు నిరసనగా కరేడు గ్రామ ప్రజలు ధర్నా నిర్వహిస్తున్నట్లు కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాకు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థి యువజన సంఘాలు మద్దతు తెలియజేయాలని శ్రీనివాసులు తెలిపారు. అదేవిధంగా రైతులకు అండగా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహిస్తామని శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీ సోమవారం జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

## ఎండలు బాబోయ్ ఎండలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 19)

మండలంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండ, వేడి కొనసాగుతుంది. మధ్యాహ్నం భానుడు సెగలు కక్కుతున్నాడు. ఎండలు 40 డిగ్రీల కంటే పైగా ఉండటం వల్ల విద్యార్థులు పాఠశాల నుండి తిరుగు వస్తుంటే ఎండలకు తట్టుకోలేక కొంతమంది విద్యార్థులు అట్ట ముక్కల సాయంతో తల పైన ఉంచుకొని ఎండ తీవ్రత కొంచెమైన తగ్గిద్దని పాఠశాల నుంచి ఇంటి వరకు వెళు తున్నారు. ఒకవైపు ఎండ వేడిమి మరోవైపు ఉక్కపోతతో చుక్కలు చూస్తున్నారు. విద్యార్థులైతే ఎండ దెబ్బకు తట్టుకోలేక ఇంటికి పాఠశాల నుండి పరుగులు తీస్తున్నారు. ఎండ దెబ్బకు విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా విద్యార్థులు తగినంత నీరు తాగి ఎండలో ఎక్కువ సమయం గడపకుండా ఉండాలి. లేకుంటే అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉంది. కావున ఎండలో తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కొంతమంది అవసర నిమిత్తం బయటికి వచ్చేవారు వేడి గాలులకు ఇబ్బందులు పడుతున్నారు .మార్చి, ఏప్రిల్ నెలలోనే ఎండ ఇలా ఉంటే మే నెలలో ఎలా ఉంటుందని విద్యార్థులు, ప్రజలు బెంబెలెత్తుతున్నారు.

## షేక్ ఖాసింబి కుటుంబ సభ్యులకు మానవతా సేవా సంస్థ ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 19)

పొదిలి ప్రకాష్ నగర్‌లో అనారోగ్యంతో చనిపోయిన షేక్ ఖాసింబి కుటుంబ సభ్యులకు మానవతా సేవా సంస్థ తరఫున ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మానవతా సంస్థ ప్రతినిధులు ఖాసింబి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ ప్రతినిధులు షేక్ నూర్జహాన్ బేగం, ఆర్ఎంపీ డాక్టర్ భాస్కర్ రావు, కుమార్, ఖాదర్ బాషా, బాజీ పాల్గొన్నారు.

## చెరుకూరు గ్రామంలో స్వర్ణాంధ్ర బి స్వచ్ఛ ఆంధ్ర







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 19)

మండలంలోని శనివారం చెరుకూరు గ్రామంలో కాలే అయ్యన్న అధ్యక్షతన స్వర్ణాంధ్ర బి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభ నందు పంచాయతీ పరిధిలో ఈ-వేస్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఈ-వేస్ట్ వల్ల ఆరోగ్యం, పర్యావరణానికి కలిగే పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ సుజాత మాట్లాడుతూ ఈ-వేస్ట్ జనరేట్ చేసే సంస్థలు, ప్రజలందరూ అవగాహనను పెంచుకోవడమే కాకుండా ఈ-వేస్ట్ డిస్పోజల్ తమ బాధ్యతగా స్వీకరించి పర్యావరణ పరిరక్షణకై కృషి చేయాలని ఆమె అన్నారు. అనంతరం ర్యాలీ, మానవహారం, ఈ-వేస్ట్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్ డి .కే నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జే రవిబాబు, సచివాలయం సిబ్బంది గ్రామ నాయకులు డి.తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, స్వచ్ఛ కార్మికుల పాల్గొన్నారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

సర్వ మానవాళి పాపం కోసం లోకరక్షకుడు క్రీస్తు గుడ్ ఫ్రైడే రోజున శిలువపై మరణించి మూడవ రోజు ఆదివారం తిరిగి ప్రాణము వచ్చి సమాధి నుండి లేచిన రోజునే ఈస్టర్ పండుగను ప్రపంచ ప్రజలు జరుపుకొంటారని ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి అన్నారు. ఈస్టర్ పండుగ క్రీస్తు జీవితాన్ని, శిలువపై ఆయన మరణాన్ని, సమాధి నుండి పునరుస్థానం చెందడాన్ని జ్ఞాపకం చేసుకొనే అతి ముఖ్యమైన రోజు. క్రీస్తు త్యాగాన్ని స్మరించుకొంటూ, బోధనలను అనుసరించుచూ చర్చి సేవలు చేయడం - ఈస్టర్ ప్రకటన పటించడం - పాత నిబంధన చదవటం - కీర్తనలు పాడడం, ఈస్టర్ శుభాకాంక్షలు తెలపడంతో ఈ పండుగను భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని కోరుచూ ప్రకాశం జిల్లా క్రైస్తవ సోదర-సోదరీమణులకు, ప్రజలకు ఎంపీ మాగుంట ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# కందుకూరును స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే లక్ష్యం



ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ వాహనం ప్రారంభం
స్థానిక ప్రజలకు జ్యూట్ బ్యాగుల పంపిణీ
ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు
ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ కి ప్రజలు సహకరించాలి
ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు













(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 19)

కందుకూరు మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే నా లక్ష్యమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని 15వ వార్డు లో శనివారం ఉదయం అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్ ఏరియాలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. థీమ్‌లో భాగంగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ముందుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ వాహనాన్ని సబ్ కలెక్టర్‌తో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు. ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.. ఈ వేస్టేజ్ రీసైక్లింగ్ కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.. స్థానికులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ రోడ్లపై ఉన్న చెత్తను పార్టీ నాయకులు ,అధికారులతో కలిసి ఎమ్మెల్యే శుభ్రం చేసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.అనూష, మున్సిపల్ డీఈ గణపతి, కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, సలాం, భాష, గౌస్, రసూల్, సుభాని చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, రావి వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు కొత్తూరు వెంకట సుధాకర్, మహర్షి శీను, ముచ్చెర్ల ఉమామహేశ్వరరావు, కల్లూరి శైలజ , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అవినీతికి పరాకాష్ట కాంగ్రెస్ పార్టీ


## భారతీయ జనతా యువ మోర్చా

ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పువ్వాడ దామోదర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

అభివృద్ధికి చిరునామా భారతీయ జనతా పార్టీ అయితే, అవినీతికి పరాకాష్ట కాంగ్రెస్ పార్టీ అని భారతీయ జనతా యువ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పువ్వాడ దామోదర్ అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో అవినీతికి పాల్పడిన సోనియా, రాహుల్ గాంధీలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆందోళనలకు నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా,రాహుల్, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దామోదర్ మాట్లాడుతూ, కోట్ల రూపాయల విలువైన నేషనల్ హెరాల్డ్ ఆస్తులను అక్రమంగా కాజేసిన సోనియా, రాహుల్ పై కోర్టు ఆదేశాలపై ఈడీ చర్యల తీసుకుంటోందన్నారు. దీనిపై కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రధానమంత్రి మోదీపై ఆరోపణలు చేయడం తగదన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ ఆస్తులను కాజేయడానికి యంగ్ ఇండియా అనే సంస్థను స్థాపించి దాని ద్వారా సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు అక్రమంగా లబ్ది పొందారన్నారు. ఈ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎన్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, బీజేవైఎం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తలుపుల నాయక్ , బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ పివి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కాకర్ల నాగశేషులు , రాజేష్ వర్మ , మాదాల నరేష్ , లికిత్, చందు, మరియు బిజెపి నాయకులు డి.శివాజీ యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, అజయ్, కె రాధాకృష్ణ, అమర సింహం, పి మోజి, పెరికె లక్ష్మణ్, దండు శ్రీను, విజయరావు, సత్యవతి, దనిశెట్టి రాము, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# గొప్ప పరిపాలనాదక్షుడు ఏపీ సీఎం చంద్రబాబు

తెలుగు ఉమ్మడి రాష్ట్రాల అభ్యున్నతికి ఆయన కృషి ఎనలేనిది
సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన అరుదైన గౌరవం బాబు సొంతం
దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన మేటి రాజకీయ వేత్త చంద్రన్న
తెలుగు రాష్ట్రాల ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేసిన తెలుగు జాతి ముద్దు బిడ్డ
ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 19)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప పరిపాలనాదక్షుడు అని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శనివారం ఓ ప్రకటనలో కొనియాడారు. తెలుగు ఉమ్మడి రాష్ట్రాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన మేటి రాజకీయ వేత్త చంద్రబాబు నాయుడు అని ప్రశంసించారు.సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన అరుదైన గౌరవం బాబు సొంతమన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేసిన తెలుగు జాతి ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శనివారం ముందస్తుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదుగుతూ విలువలు కలిగిన రాజకీయ వేత్తగా తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగు ప్రజల అభ్యున్నత కోసం పరితపించిన ప్రజా ప్రతినిధి,పాలనాదక్షుడు నారా చంద్రబాబు నాయుడు అని, ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారాయన. అభివృద్ధికి మారు పేరు చంద్రబాబు నాయుడు అనిఆయన తీసుకొచ్చిన సంస్కరణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సర్వతో ముఖాభివృద్ధికి బాటలు వేసాయన్నారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నిత్య కృషీవలుడన్నారు. ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేతగా ప్రజాసేవకుడిగాఆయన అందిస్తున్న సేవలు నిరుపమానమన్నారు. ఆధునిక యుగానికి చంద్రన్నను రోల్ మోడల్ గా నిలిపాయని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అభినందించారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మరోసారి ఏపీ సీఎం చంద్రబాబుకు వెంకటగిరి శాసనసభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి వైపు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# వీపీఆర్ అసాధారణ సేవకుడు

## ఎంపీగా గెలిచిన 10 నెలల వ్యవధిలో వీపీఆర్ చేసిన అభివృద్ధి రికార్డు మరెవరికి సాధ్యం కాలేదు

## తెలుగుదేశం పార్టీ నాయకులు చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 19)

సొంత నిధులను వెచ్చించి సేవా కార్యక్రమాలు, అభివృద్ధి ని చేపడుతున్న గొప్ప వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, వేమిరెడ్డి అసాధారణ సేవకుడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి కొనియాడారు. పార్లమెంట్ సభ్యులు జన్మదిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలు పాల్గొని మాట్లాడుతూ నూతన పరిశ్రమలు, జాతీయ రహదారుల విస్తరణ, కేంద్ర నిధులతో జిల్లాను అభివృద్ధి బాట పట్టించారు వి.పి.ఆర్. అని పార్లమెంట్ సభ్యులు, వేమిరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి.యల్.రావు ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి నేతలకు తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాక మునుపే పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లా వాసుల మన్ననలు పొందిన మహోన్నత వ్యక్తి వి.పి.ఆర్ అని పేర్కొన్నారు. అమృతధార పేరిట ఉచిత తాగునీరు ప్లాంట్‌లు, ఉచిత విద్య, వైద్యం తో పాటు ఆధునిక సౌకర్యాలతో కూడిన ట్రై సైకిళ్లను జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు అందించి తన గొప్ప మనసును చాటుకున్న వ్యక్తి వి.పి.ఆర్ అని తెలిపారు. వి.పి.ఆర్. రాజకీయ నాయకుడు కాదు, సేవకుడు. ఎన్నికలకు ముందు వారు చేసిన సేవా కార్యక్రమాల కన్నా ఎంపీగా గెలిచాక చేసిన సేవా కార్యక్రమాలే అందుకు ఋజువు అన్నారు. కోవూరు నియోజకవర్గం లో వ్యవసాయానికి ఉపయోగపడే పంట కాలువలను త్రవ్వించి రైతులకు మేలు చేకూర్చారు వి.పి.ఆర్. సొంత నిధులను వెచ్చించి కాలువలను అభివృద్ధి చేశారు. కేంద్రం నుంచి నిధులను రప్పించడమే కాక ఎన్నో పరిశ్రమలను నెల్లూరు బాట పట్టించారు. దాదాపు 80 వేల కోట్ల పై చిలుకు పెట్టుబడులతో రామాయపట్నం పోర్ట్ లో బీపీసీఎల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటు వి.పి.ఆర్. ఘనతేనన్నారు. కోవూరు నియోజకవర్గం అభివృద్ధి కై కేంద్ర నిధులను వి.పి.ఆర్. రప్పించారు. కేంద్రం నుంచి కోవూరు నియోజకవర్గం కు చేనేత క్లస్టర్ తీసుకువచ్చారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం, ఫ్లై ఓవర్ల మంజూరు కోసం కేంద్ర స్థాయిలో వి.పి.ఆర్. విశేష కృషి చేశారు. పార్లమెంట్ సభ్యులు గా గెలిచిన 10 నెలల వ్యవధి లో, గతం లో ఎవరూ చేయని విధంగా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన ఘనులు వి.పి.ఆర్. అనంతరం ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి.యల్.రావు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం వి.పి.ఆర్. ట్రస్ట్ ద్వారా ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి వి.పి.ఆర్. జిల్లా అభివృద్ధి తో పాటు జిల్లా వ్యాప్తంగా చేపట్టే సేవా కార్యక్రమాల కోసం సొంత నిధులను వెచ్చించే గొప్ప వ్యక్తి విపి ఆర్. వి.పి.ఆర్. చొరవ తో జిల్లా అభివృద్ధి వేగం పుంజుకుంది. నిధుల వెల్లువ, పరిశ్రమల రాక తో జిల్లా రూపు రేఖలు మారుతున్నాయి. వి.పి.ఆర్. జన్మదిన వేడుకలతో జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. వాడవాడల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వి.పి.ఆర్. మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో పాటు సిరిసంపదలతో వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రవణయ్య, టిడిపి నగర అధ్యక్షులు మామిడాల మధు, పార్టీ కార్యాలయం కార్యదర్శి ఊరందూరు సురేంద్ర బాబు, తెలుగు మహిళ అధ్యక్షురాలు పనబాక. భూలక్ష్మి, దొడ్డపనేని రాజానాయుడు, ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ పాల్ శెట్టి, వాణిజ్య విభాగం అధ్యక్షులు దర్శి హరికృష్ణ, ఐటీడీపి అధ్యక్షులు షేక్ రసూల్,కప్పిర శ్రీనివాసులు, కంచి జ్ఞానేంద్ర, పొత్తూరు శైలజ, కప్పిర రేవతి, బీసీసెల్ నేత రాజా, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి కొమరి విజయమ్మఉప్పు భాస్కర్, నారా శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ రుణాలకు వయోపరిమితి పెంచాలి

### బిఎన్ఎస్ఎఫ్‌డిసి రుణాలను కూడా తక్షణమే అందజేయాలి

### బ్యాంకు లింకేజీ యూనిట్ల సంఖ్యను పెంచాలి

### ఎస్సీ రుణాల అమలు జాయింట్ యాక్షన్ ఫోరం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా అందించే బ్యాంకు లింకేజీ రుణాలకు, ఎస్సీ నిరుద్యోగులకు 50 సం లా నుండి 55 వరకు వయోపరిమితి పెంచాలని, ఎస్సీ రుణాల అమలు జాయింట్ యాక్షన్ ఫోరం కన్వీనర్లు కొమ్ము సుజన్ మాదిగ ,చప్పిడి వెంగళరావు, తొరటి ఆనంద మాదిగలు సంయుక్తంగా డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలను అందించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసిందని, అయితే ఎస్సీ నిరుద్యోగులకు 50 సంవత్సరాల లోపు వయోపరిమితి విధించడం ద్వారా, ఎస్సీ నిరుద్యోగులు చాలామంది నష్టపోతున్నారని ఆ వయోపరిమితి 55 సంవత్సరాలు వరకు పెంచాలని వారు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల చేసేవారికి, 62 సంవత్సరముల వరకు వయోపరిమితి పెంచారని, అదేవిధంగా ఎస్సీ నిరుద్యోగులు రుణాలు పొందేందుకు వయోపరిమితిని కూడా 55 సంవత్సరాలు వరకు పెంచాలని వారు పేర్కొన్నారు. ఎస్సీ జనాభా దామాషా ఆధారంగా యూనిట్ల సంఖ్య పెంచాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకర్లు సివిల్ స్కోర్ పేరుతో ఆంక్షలు విధించి, ఎస్సీ నిరుద్యోగులతో ఆటలాడుకుంటారని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లీడ్ బ్యాంకు అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఎస్సీ నిరుద్యోగులకు ఆంక్షలు లేని రుణాలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బ్యాక్ అండ్ బ్యాక్ సబ్సిడీ ద్వారా మూడు సంవత్సరాలు సబ్సిడీని లాకింగ్ విధానంలో ఉంచుతున్నారని, ఈ విధానం సరైన పద్ధతి కాదని, యూనిట్ మంజూరైన వెంటనే సబ్సిడీ ఇవ్వడం ద్వారా లబ్ధిదారులకు వెసులుబాటు జరుగుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వాలు నేషనల్ షెడ్యూల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్డిసి) ద్వారా, అందించే రుణాలను ఎస్సీ నిరుద్యోగులకు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రుణాల అమలు జాయింట్ యాక్షన్ ఫోరం కమిటీ సభ్యులు గద్దె త్యాగరాజు, జంద్రాజుపల్లి ఆంజనేయులు,కొలకలూ రి విజయ్ కుమార్, రెబ్బవరపు ప్రభాకర్,పత్రా బంగారం,గంటా సుబ్బారావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు డ్రోన్ కెమెరాలతో నిఘా

### సీఐ సుబ్బారావు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 19)

శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భముగా పోలీసు వారూ మార్కాపురం పట్టణంలో డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సీఐ సుబ్బారావు తెలిపారు. రథసప్తమి సందర్భముగా వచ్చే భక్తులకు మద్యం, మత్తు పదార్థాలను సేవించిన వారు ఎటువంటి భయాందోళనకు గురిచేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలక్ట్రికల్ ప్రభలు నిర్వహిస్తున్న సమయంలో ఎటువంటి గొడవలు కాకుండా ప్రత్యేక నిఘా ఉంచామని పేర్కొన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ తెలిపారు. నాలుగు మాడవీధులలో పూర్తిగా ట్రాఫిక్‌ను నిలిపివేస్తూ వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వన్‌వే ద్వారా ట్రాఫిక్‌ను నియంత్రిస్తామని సిఐ సుబ్బారావు తెలిపారు.

## భారత రాజ్యాంగం కనీస అవగాహనపై వక్తృత్వ పోటీలు

### రాజ్యాంగానికి సంబంధించి పాఠశాలల్లో పలు పుస్తకాల పంపిణీ

### విజేతలకు నగదు బహుమతి అందజేత

### జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికి కనీస అవగాహన కలిగించే విధంగా జూలై మాసంలో భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై వక్తృత్వ పోటీలు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఓపీడిఆర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సభ ఆశించిన తీరులో భారత పౌరులు అభివృద్ధి చెందకపోవడానికి కారణం రాజ్యాంగం సక్రమంగా అమలు కాకపోవడమేనని,సక్రమంగా అమలు చేయించుకోవాలంటే రాజ్యాంగం గురించి కనీస అవగాహన కలిగి ఉండటమే తప్ప మరో మార్గం లేదన్నారు. ఏ సమయంలో చూసినా మూడు తరాల ప్రజలు జీవిస్తున్నారని, వర్తమాన తరం రాడి తప్పిన పరిపాలనను సరైన మార్గంలోకి తెచ్చుకొని బహుళ ప్రయోజనం పొందాలంటే రాజ్యాంగం గురించి అవగాహన తప్పనిసరి అన్నారు. రాజ్యాంగం కనీస అవగాహన కల్పించే పుస్తకాలను అందించడంతో పాటుగా 14నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు, ఇంటర్ విద్యార్థులకు, డిగ్రీ విద్యార్థులకు, యువకులకు వేరువేరుగా పోటీలు నిర్వహించడంతోపాటు నగదు బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. విజేతలకు జాతీయ సమాచార హక్కుల కమిషన్ విశ్రాంత కమిషనర్ మాడభూషి శ్రీధర్ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు, సర్టిఫికెట్లు కూడా ఆగస్టు నెలలో ఇవ్వనున్నట్లు తెలిపారు. జూలైలో నిర్వహించే ఈ వక్తృత్వ పోటీలకు జూనియర్ విభాగం, సీనియర్ల విభాగాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం ఒంగోలులోని డి ఆర్ ఆర్ ఎం హై స్కూల్, హెచ్ సి ఎం హై స్కూల్, పివిఆర్ బాలికోన్నత పాఠశాల, కేంద్ర గ్రంథాలయాలను సందర్శించి విద్యార్థులకు సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక ప్రచురించిన భారత రాజ్యాంగం కనీస అవగాహన, రాజ్యాంగ నిర్మాణ సభలో డాక్టర్ అంబేద్కర్ 3 చారిత్రాత్మక ఉపన్యాసాలు, భారత రాజ్యాంగ పీఠిక పుస్తకాల సెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, ప్రజా సంఘాల నాయకులు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పల్లెపాటి పేరయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకులు బి పద్మ, ప్రధానోపాధ్యాయురాలు మారేపల్లి సూర్య కుమారి, ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు,పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎల్ రాజశేఖర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 19)

ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు అన్నారు. పెద్దారవీడు మండలం బీ.చెర్లోపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఇమ్మడిశెట్టి సాంబశివరావు పదవి విరమణ కార్యక్రమం శనివారం కళాశాలలో ప్రధానో ఉపాధ్యాయులు రత్న శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. సాంబశివరావు లావణ్య దంపతులను అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సాంబశివరావు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు రత్న శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకుందని చెప్పారు. సర్వీసు మొత్తంలో అత్యంత తక్కువ సెలవులు ఉపయోగించిన ఉపాధ్యాయులుగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని పరి ప్రత్యేకతగా ప్రశంసించారు. అనంతరం గ్రామ సర్పంచి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దిశ నిర్దేశం చేయడంలో కీలకంగా ఉపాధ్యాయుడు ఉంటుందన్నారు. పదవి విరమణ పొందినప్పటికీ వ్యక్తిగతంగా సాంబశివరావు తన అనుభవాలను గురుకులానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యాసేవ అంటే చిత్త చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100% విజయం సాధించాలని సభలో ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి. శ్రీరాములు. స్వప్న. పిడి దేవి భాయ్. ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## 27న కవన విజయం సాహిత్య రూపకం ప్రదర్శన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

చీరాల కళాంజలి వారి ఆధ్వర్యంలో జాతీయ నాటకోత్సవాల ప్రదర్శనలు ఏర్పాటులో భాగంగా కల్పనాకర్త కీ.శే.డా.నాగభైరవ కోటేశ్వరరావు గారి విరచిత “కవనవిజయం” సాహిత్య రూపకం 525వ ప్రదర్శన ఈనెల 27 వతేదీన సాయంత్రం 7 గంటలకు చీరా లలోని కె.జి.యం హైస్కూల్ ఆవరణలో, వాసుదేవ విలాస్ సెంటర్ నందు జరుగుతోందని నిర్వాహకులు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ,బత్తుల బ్రహ్మారెడ్డిలు ఒక ప్రకటనలో తెలియజేశారు. డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ నేతృత్వంలో జరిగే ఈ ప్రదర్శనలో ప్రయోక్తగా కళారత్న డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రబంధకవిగా సిహెచ్ ఏడుకొండలు, భావకవిగా నట్టే ప్రసాద్, అభ్యుదయకవిగా కప్పగంతు జయరామయ్య, దిగంబరకవిగా డాక్టర్ నూనె అంకమ్మరావు ,విప్లవకవిగా ఈదుమూడి ఆంజనేయులు, సినీకవిగా కసుకుర్తి శ్రీనివాసరావు, దళిత కవిగా డాక్టర్ బీరం సుందరరావు, నవలా రచయిత్రిగా ఈదుమూడి జయంతి, స్త్రీవాద కవయిత్రిగా తేళ్ళ అరుణ, ప్రజా కవిగా నూకతోటి శరత్ బాబు, క్లార్క్ సూర్యారావుగా బత్తుల బ్రహ్మారెడ్డి, తదితరులు పాత్రధారులుగా ఉంటారని తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 19)



ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జన్మదిన వేడుకలు జరుగుతుందన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈ వేస్ట్ నిర్వహణ పై అవగాహన కలిగి ఉండాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

మానవాళి, పర్యావరణంకు తీవ్ర హాని చేసే ఈ వేస్ట్ నిర్వహణ పట్ల సిబ్బంది ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో ప్రవేశ పెట్టడం మంచి పరిణామం అని ఇంఛార్జి సూపరింటిండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, అడ్మినిస్ట్రేటర్ కే అద్దయ్యా అన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల ఈ వేస్ట్ నిర్వహణ కార్యక్రమం, అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాల్లో ఉన్న ఈ వేస్ట్‌ను సేకరించారు. ఎలక్ట్రానిక్ పరికరాలలో వుండే మెటల్స్ కారణంగా అనేక నష్టాలు వున్నాయని, ఇంటి లోనూ, కార్యాలయాల్లోనూ వాడి పడేసిన ఎలక్ట్రానిక్ సంబంధిత వస్తువులని నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ ప్రభాకర్, డెప్యూటీ ఆర్ఎంవో చెంచయ్య, హెచ్‌వోడీలు కల్యాణి, సాగర్, డా శ్రీదేవి ప్రియ, నర్సింగ్ సూపరింటిండెంట్ ధన లక్ష్మి, శరత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం










(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 19)

పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్న బస్టాండ్‌లో, భవాని ఎరువుల దుకాణం వద్ద, కొత్తూరు లోని ముల్లా సంధాని సెల్ దుకాణం వద్ద ఏర్పాటుచేసిన చలి వేంద్రాలను శనివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మెన్ మువ్వల పార్థసారథి తెలియచేశారు. పొదిలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సామంతపుడి నాగేశ్వరరావు, శ్రావణి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి చిరంజీవి, కే.ఎల్లమందరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి చెన్నారెడ్డి, కాటూరి నారాయణ బాబు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, తానికొండ వెంకట్రావు, షేక్ సైదా, కొట్టు బాబు, జీసి సుబ్బారావు, డాక్టర్ మణి, వినోద్, మామిడి శీను, బాజీ, కుమార్, కొండా సుబ్రహ్మణ్యం, రంగా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్





**(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, ఏప్రిల్ 19)**

మండలంలోని కె తక్కెళ్లపాడు గ్రామంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. అంబేద్కర్ క్రికెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజక వర్గాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి. దీనిలో భాగంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి వివేకానంద జట్టు....బాపట్ల జిల్లా బూరేపల్లి యూత్ జట్లు మధ్య జరిగిన మ్యాచ్ అత్యంత రసవత్తరంగా సాగింది. వివేకానంద జట్టుకు పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎఆర్ గ్రంధి చారిటబుల్ ట్రస్ట్ వారు స్పాన్సర్స్‌గా వ్యవహరించారు. యువకులు క్రీడలలో రాణించి రాష్ట్ర స్థాయిలో పల్నాడు జట్టుకు గొప్ప పేరు తీసుకురావాలని గ్రంధి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి వెంకట లక్ష్మీ పద్మావతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ గ్రంధి శ్రీహరి ట్రస్ట్ సెక్రెటరీ గ్రంధి రమేష్, సభ్యులు గ్రంధి వెంకటేష్, గ్రంధి గోపీనాథ్‌తో పాటు పలువురు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.


## ఎమ్మెల్యే దామచర్లకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)**

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పెళ్లి రోజు సందర్భంగా దామచర్ల నివాసంలో డామచర్ల జనార్ధన్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు టీడీపీ నాయకులు బండారు మదన్, చిరంజీవి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందుల





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 19)**

మార్కాపురం పట్టణంలోని దొడ్డవారు వీధి లోని గొలమారి వారి వివాహ మహోత్సవం సందర్భంగా వధువును ఆశీర్వదించారు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి. మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని నడికట్టు వారి వివాహ మహోత్సవం సందర్భంగా వధువును ఆశీర్వదించారు ఎమ్మెల్యే నారాయణరెడ్డి. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి గుడి ప్రాంగణంలో అన్న ప్రసాదం స్వీకరించారు ఎమ్మెల్యే కందుల.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం

### ఎంపీడీవో ఎన్ విజయ, సర్పంచ్ ఎం నాగలక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 19)**

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శనివారం ఎంపీడీవో ఎన్. విజయ ఆధ్వర్యంలో ఈ చెక్ అనే థీమ్ తో ప్రతినెలా మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా షాపుల్లో, గృహాలలోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి చేత సెక్రటరీ వీరయ్య ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్. విజయ, ఈవో పి ఆర్ ఆర్ డి. శ్రీనివాసరావు, సర్పంచ్ ఎం. నాగలక్ష్మి, సెక్రటరీ వీరయ్య, సచివాలయ సిబ్బంది, పంచాయతీ నెంబర్ భీమయ్య, అంగన్వాడి కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో పండగలా విపిఆర్ జన్మదిన వేడుకలు

**నగరవ్యాప్తంగా భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాలు**

**తరలివచ్చిన విపిఆర్ అభిమానులు**

**విపిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన వినోద్‌రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 19)**

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన.. వేమిరెడ్డిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. తొలిగా మూలాపేట అలంకార్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వీఆర్సి సెంటర్లో మైనార్టీ నాయకులతో కలిసి స్థానికులకు అన్నదానం చేశారు. వి ఎస్ సి సెంటర్ అనంతరం నర్తకి సెంటర్ చేరుకున్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఇతర నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం బాలాజీ నగర్ పూలే బొమ్మ సమీపంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వినోద్ రెడ్డి.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భారీ కేకు కట్ చేసి స్థానికులకు అందించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. వేలాది మందికి అన్నదానం చేయడం సంతోషాన్ని ఇచ్చిందని. ఎంపీ వేమిరెడ్డి నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో అనేక మంది రాజకీయ నాయకులు ఉన్నారని, నిస్వార్థంగా సేవ చేసే నాయకుడు మాత్రం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా 160 వాటర్ ప్లాంట్లు, పేద విద్యార్థుల కోసం ఉచితంగా విపిఆర్ విద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు వంటి అనేక ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా ప్రజలకు అండగా నిలిచారన్నారు. జిల్లాలో దివ్యాంగులకు అండగా



నిలిచేందుకు 40 వేల రూపాయలు విలువ చేసే ట్రై సైకిల్స్ అందిస్తూ వారికి భరోసా ఇచ్చారన్నారు. పోలీసు వ్యవస్థకు కూడా సొంత నిధులతో వెహికల్స్ అందించిన ఘనత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి దక్కిందన్నారు. మహోన్నతమైన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, కులమతాలకు అతీతంగా సేవ చేసే ఏకైక వ్యక్తి మన ఎంపీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకా నాథ్ మాట్లాడుతూ దైవ సమానులు అయినటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఒక పండుగ వాతావరణం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. విపిఆర్ అంటే సేవకు ప్రతిరూపం అన్నారు. దేశం మొత్తం వెతికినా




కూడా ఇలాంటి గొప్ప వ్యక్తి ఉండరని కొనియాడారు. రాజకీయాల్లోకి రాకముందే సేవ కార్యక్రమాలు చేసిన ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మరింత ఉధృతం చేశారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి కాబట్టి ఈరోజు ఇన్ని వేలమంది ఆయన జన్మదిన వేడుకలను పండగలా చేసుకుంటున్నారని అన్నారు. ఆ దేవుని ఆశీస్సులు ఎంపీ వేమిరెడ్డి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉడాలి సూర్యనారాయణ, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, సిద్దు సుబ్బారెడ్డి, శిరీష రెడ్డి, సునంద, కుసుమ, ఝాన్సీ, శ్రీకాంత్, ఫజల్, జాఫర్ ముజ్జు, ముజాఫర్, అంచెల సారథి, భార్గవ్, కనకేశ్వరరావు, హేమంత్, తిరుమల, సాయి, కుక్కా ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అభినవ అన్నమయ్య గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

**శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి**

**డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్**

**అన్నమయ్య సంకీర్తనల ఆలాపనతో అలరించిన ఫణిదీప్తి బృందం**

**శ్రీగిరిలో నేత్రపర్వంగా వసంతోత్సవం**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)**

పద కవితా పితామహునిగా ప్రసిద్ధుడైన తాళ్లపాక అన్నమాచార్యులు విరచిత సంకీర్తనలకు తన సుమధుర గానంతో జీవం పోసిన ఘనత దివంగత గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ కు దక్కుతుందని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ పేర్కొన్నారు . శనివారం శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నిర్వహించిన వసంతోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ కార్యక్రమంలో శ్రీనివాస చరణ్ రాజీవ్ పాల్గొని శ్రీగిరి దేవస్థా నంతో గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ కు ఉన్న అనుబంధాన్ని వివరించారు. అన్నమయ్య సంకీర్తనల ఆలాపనను జీవిత కాలపు తపస్సుగా బాలకృష్ణ ప్రసాద్ భావించి అన్నమయ్య సంకీర్తనలకు ప్రజలలో మరింత ప్రాచుర్యాన్ని కల్పించారని వివరించారు. ప్రముఖ గాయని బొల్లాపల్లి వెంకట ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలలోని విశేషాలను వివరించారు, గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ కి ఎంతో ఇష్టమైన అన్నమయ్య సంకీర్తనలను ఫణి దీప్తి బృందం చక్కగా ఆలపించి భక్తులను తన్మయులను చేశారు. ప్రముఖ ఆగమపండితులు పరాంకుశం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం వసంతోత్సవం ఊంజల సేవ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు . పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి , ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి , కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు సిబ్బంది పాల్గొన్నారు.







## రసవత్తరంగా జాతీయ ఒంగోలు వృషభ రాజుల పోటీలు






**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 19)**

మార్కాపురం పట్టణంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి చేనకేశవ స్వామి తిరునాళ్ళ సందర్భంగా మార్కాపురంలోని ఎస్వీకేపీ కళాశాల మైదానంలో జరుగుతున్న జాతీయ ఒంగోలు వృషభ రాజుల పోటీలు రెండవ రోజు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యక్షంగా వీక్షించి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన మార్కాపురం ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, నాలి కొండయ్య యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్స్‌లో ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 19)**

నెల్లూరు మాగుంట లేఔట్‌లో గల ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి అత్యున్నత పోటీ పరీక్షలైన జెఇఇ మెయిన్స్(2025 )పరీక్షలలో అసాధారణ ఫలితాలను సాధించారు.ఈ సందర్భంగా శనివారం ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ మరియు ఓవెల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రంగిశెట్టి వేణు విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా రంగశెట్టి వేణు మాట్లాడుతూ.... జాతీయ స్థాయి మెయిన్స్ ఫలితాలలో ఓవెల్ జూనియర్ కళాశా సరికొత్త రికార్డు సృష్టించిందని హర్షం వ్యక్తం చేశారు. వీరితో పాటు 18 మంది విద్యార్థులు 91% పైగా ఫలితాలను సాధించడం పాటు 50 మందికి పైగా విద్యార్థులు జెఇఇ మెయిన్స్ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం నెల్లూరు నగరంలో ఓవెల్ జూనియర్ కళాశాల మాత్రమే సాధించిన అరుదైన రికార్డనని తెలిపారు.సబ్జెక్టు వారీగా ఫిజిక్స్ 99.76 %,కెమిస్ట్రీ 99.41%,మ్యాథ్స్ 98.79% సాధించామని తెలియజేశారు. పాన్ ఇండియా స్థాయి లెక్చరర్స్ చే బోధన మరియు ప్రణాళిక విద్యార్థులందరిపై వ్యక్తిగత శ్రద్ధను చూపిస్తూ..నిత్యం వారికి తగిన కౌన్సిలింగ్ అందిస్తూ... ఆరోగ్యకరమైన సరికొత్త విద్యా విధానాలతో తల్లిదండ్రుల సహకారంతో ముందుకు సాగడమే తమ విజయానికి మూల కారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల సంస్థల సీఈవో ఆర్.ప్రమీల,జిఎం మహదేవన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలు, డిజిఎం టీం లీడర్ సుధీర్ బాబు, ఏజీఎం గంగాధర్, ఎగ్జిక్యూటివ్ ఇంచార్జ్ ఏఎం విద్య, కళాశాల అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎం.వెంకట సుధా హేమంత్ 99.43% ఇ.కృష్ణవంశీ 98.52%, వై.వి చరణ్ తేజ 98.61 %, ఎస్‌డి హాస్టల్ షరీఫ్ 98.26%, వి.బాల హర్షిత 98.02%, ఏ. దుర్గా హనుమంతు ప్రసాద్ 97.43%, ఆర్ యశ్వంత్ 94. 81%, బి. అవినాష్ 94.20%,సిహెచ్ యశ్విత 93.22%, ఎ. సాయి దుర్గా చరణ్ 91.57%, ఎం మోహన్ ప్రియ 91.57%,పటాన్ లుక్మాన్ 91.39%, షేక్ కాసిఫ్ 89.96%,కె.చిన్మయి 87.51%, పి రెడ్డి రుష్మిత 86.96%, కె. సౌమ్య ప్రియా 86.05%, ఆర్ రేవంత్ 85.82%, బి సుచరిత కుమార్ 84.47%, కె. లక్ష్మీ మోహన్ 82.33%,బి.బాలసుబ్రమణ్యం 67.94% ఫలితాలతో మా విద్యార్థులు విద్యార్థులు ఘన విజయం సాధించారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# జాతరగా మెగా రక్తదాన శిబిరం

## ఉప్పొంగిన అభిమానం.. తరలివచ్చిన అభిమానగణం



ఒకే రోజు 1260 యూనిట్ల బ్లడ్ సేకరణతో రికార్డు
జిల్లా చరిత్రలో ఇదో మైలురాయి
భారీగా తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసిన నేతలు, యువత
పేదల పెన్నిధికి అసలైన జన్మదిన శుభాకాంక్షలు
విపిఆర్ అభిమానులు, నాయకులతో కిక్కిరిసిన విపిఆర్ కన్వెన్షన్
భారీ కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 19)

నెల్లూరు ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆరాధ్య దైవం, సేవామూర్తి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి జన్మదినోత్సవం జిల్లా వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదానం దిగ్విజయంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత విపిఆర్ కోసం రక్తదానం చేసేందుకు పోటీ పడ్డారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గం నుంచి భారీస్థాయిలో నాయకులు, కార్యకర్తలు, యువకులు ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాలుపంచుకున్నారు. అభిమాన నాయకుడి పుట్టిన రోజు చిరకాలం గుర్తుండిపోయేలా చేశారు.

**ఒకే రోజు 1260 యూనిట్ల రక్తం సేకరణ**

ఈ రక్తదాన శిబిరంలో ప్రముఖ రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రభుత్వ సర్వజనాసుపత్రి, నోవా బ్లడ్ బ్యాంక్, నారాయణ హాస్పిటల్స్ ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఎంపీ వేమిరెడ్డిపై ఉన్న అభిమానంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువత.. మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. దాదాపు ఒకరోజే 1260 యూనిట్ల రక్తం సేకరించారు. జిల్లాలో ఇదో రికార్డు. గత రికార్డులను బద్దలు చేస్తూ ఒక జాతరను తలపిస్తూ ఈ మెగా రక్తదానం శిబిరం జరిగింది.

**రక్తదానానికి క్యూ కట్టిన నేతలు..**

ఎంపీ వేమిరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా యువతే కాదు.. నేతలు కూడా రక్తదానం చేసేందుకు క్యూ కట్టారు. టీడీపీ ముఖ్య నాయకులు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, వీరేంద్ర నాయుడు, గుడి హరిరెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడుతో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి స్వయంగా రక్తదాన శిబిరంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినవారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు.






**పక్కా ఏర్పాట్లు..**


సాధారణంగా ఎండాకాలంలో బ్లడ్ క్యాంపులు నిర్వహించడం తక్కువ. అలాంటి నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా నిర్వహించిన బ్లడ్ క్యాంపుకు భారీగా యువత నేతలు తరలివచ్చారు. అందుకు తగ్గట్టుగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూర్చారు. ఫైర్ ఇంజన్ మెడికల్ క్యాంపు, డాక్టర్లు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఎక్కడ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

**వెల్లువెత్తిన ప్రజా చైతన్యం....**

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజా చైతన్యం వెల్లువెత్తింది. ఆయన జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారన్న సమాచారం తెలియడంతో అనేక ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చారు. వేలాదిమంది కన్వెన్షన్ సెంటర్‌కు తరలిరావడంతో జాతరను తలపించింది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వేమిరెడ్డి లాంటి వ్యక్తి జిల్లాలో ఉండటం అదృష్టమని, అలాంటి వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలని, ఆయన సేవలు మరింత కాలం కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఇంత భారీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలను అందించిన ప్రతి ఒక్కరికీ విపిఆర్ అభిమానులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేమిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.


---

# ఐటీ ఉద్యోగుల ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపర్తి









(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 19)

హైదరాబాద్‌లోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు లో వైసీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం త్రిపురాంతకం మండలానికి సంబంధించిన ఐటి ఉద్యోగుల ముఖాముఖి కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి త్రిపురాంతకం మండలానికి చెందిన 200 మంది ఐటి ఉద్యోగులు హాజరయ్యారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను విస్తృతంగా ఏవిధంగా ముందుకు తీసుకెల్లాలి అనే అంశంతో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామాల్లో సౌకర్యాల కోసం ప్రభుత్వాన్ని ఎలా నిలదీయాలో, యర్రగొండపాలెం అభివృద్ధికి ఏ విధంగా భాగ్యస్వామ్యులు కావాలో అనే పలు అంశాలపై సుదీర్ఘంగా ఐటీ ఉద్యోగులతో కలిసి చర్చించారు. పేదవాడికి 99 రూపాయలకే క్వాటర్ మద్యాన్ని అందిస్తున్న ప్రభుత్వం పెత్తందార్లకు మాత్రం 99 పైసలకే ఎకరం భూమిని కట్టపెడుతుందనే అంశాలపై యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు దొండేటి నాగేశ్వర్ రెడ్డి,యర్రగొండపాలెం నియోజక వర్గం ఐటీ విభాగం అధ్యక్షులు దుద్యాల రామ క్రిష్ణారెడ్డి, ఐటి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐఐటీ-జేఈఈ (మెయిన్) 2025 ఫలితాల్లో జాతీయస్థాయిలో 274 ర్యాంక్ సాధించిన

# కృష్ణచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి నిర్మల్ తేజా

### అభినందించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 19)

నెల్లూరులో నేడు విడుదలైన ఐఐటీ-జెఈఈ (మెయిన్) 2025 - ఫలితాల్లో జాతీయస్థాయిలో 274 ర్యాంక్ సాధించిన కృష్ణచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి నిర్మల్ తేజాను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి నిర్మల్ తేజాకు మిఠాయిలు తినిపించి, రాబోయే ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కూడా సత్తా చాటాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్న నిర్మల్ తేజ.. ఐఐటీ జేఈఈ ఫలితాల్లో జాతీయస్థాయిలో 274 వ ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు. ఒక నెల్లూరులోనే విద్యాసంస్థలు నిర్వహిస్తున్న కృష్ణ చైతన్య కళాశాల ఐఐటి జేఈఈ ఫలితాల్లో జాతీయస్థాయిలో ర్యాంకులు సొంతం చేసుకోవడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో కృష్ణ చైతన్య కళాశాల ఐఐటీ-జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కూడా విజయకేతనం ఎగరవేయాలని ఆకాంక్షించారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలు సొంతం చేసుకోవడానికి కృష్ణ చైతన్య కళాశాల నిర్వహిస్తున్న ఎలైట్ ప్రోగ్రామే కారణమని విద్యార్థి నిర్మల్ తేజ తెలిపారు. అద్భుతమైన ఫలితాలకు కారణమైన కళాశాల సిబ్బందిని, విద్యార్థి తల్లిదండ్రులు చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. నిర్మల్ తేజ చెల్లించిన లక్ష రూపాయల ఫీజు చెక్కును కృష్ణ చైతన్య కళాశాల చైర్మన్ కృష్ణరెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తల్లిదండ్రులకు అందజేసారు.







# పర్యావరణానికి హాని కలిగించే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్మూలించండి

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 19)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ వద్ద నిర్వహించిన " స్వచ్ఛాంధ్ర " కార్యక్రమంలో పాల్గొని మొదటగా ప్రజల చేత ప్రతిజ్ఞ కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలైన పనికిరాని కంప్యూటర్ మానిటర్లు, సిపియూలు, పాత టీవీలు, పనికిరాని ఫ్రిజ్ లు, పనికిరాని వైద్య పరికరాలు, పాడైన ఎల్ఈడి బల్బులు తదితర వస్తువులు ఉన్నవారు తమ సచివాలయానికి సమాచారం అందించిన వెంటనే మున్సిపల్ సిబ్బంది వాటిని వెంటనే తీసుకువచ్చి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ధ్వంసం చేస్తారని పర్యావరణహితం కోరే ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలని అన్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేయాలని ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ్ ఆంధ్రగా తీర్చిదిద్దాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# 100 మంది విద్యార్థులకు డీజేర్ ట్రస్ట్ సాయం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)



ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు నివాసం నందు దామచర్ల నాగ సత్యలతకు ఒంగోలు నగరం కొప్పోలుకు చెందిన పంది మోసే డీజేర్ ట్రస్ట్‌కు 50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపికైనా 100 మంది విద్యార్థులకు డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తరగతి వరకు పూర్తిగా అయ్యే ఖర్చు అంత ట్రస్ట్ భరించడం జరుగుతుంది. ఆ అవసరాలకు ఈ సహాయం అందజేయాలి తెలిపారు.

# కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ ఆధ్వర్యంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పెళ్లిరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పెళ్లిరోజు సందర్భంగా 26వ డివిజన్లో డివిజన్ కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ ఆధ్వర్యంలో దామచర్ల జనార్ధన్ పెళ్లి రోజు సందర్భంగా దామచర్ల జనార్ధన్, దామచర్ల నాగసత్య లత చేత కేక్ కట్ చేయించి అనంతరం సన్మానం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్లో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.